వుదయం

అయిజ పట్టణ గాయత్రిబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

అలంపూర్ వుదయం

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని శ్రీ సంజీవరాయ స్వామి దేవస్థానం నందు గాయత్రి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం సోమవారం ఎన్నుకోవడం జరిగింది. బ్రాహ్మణులలో ఐక్యత కోసం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఇందులో అధ్యక్షులుగా టి. మనోహర్ రావు, ఉపాధ్యక్షులుగా బి. నర్సింహా రావు, ప్రధాన కార్యదర్శిగా ఎమ్. చాణిక్య శర్మ, సంయుక్త కార్యదర్శిగా జె. సతీష్ కుమార్, కోశాధికారిగా జి. సుధీంద్రాచారి, సభ్యులుగా ఎమ్. ఆనందశర్మ, టి. క్రాంతి శర్మ, టి. రోహిత్ శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యవర్గ సభ్యుల యొక్క ప్రమాణ స్వీకారం తేదీ 21-4-2026 మంగళవారం శ్రీ శంకర జయంతి రోజున శ్రీ సంజీవరాయ స్వామి దేవాలయం నందు మధ్యాహ్నం 1గం: కు జరుగును. ఆరోజున అయిజ పట్టణ బ్రాహ్మణ కుటుంబ సభ్యులందరికీ పూజాధి కార్యక్రమాల తరువాత భోజన వసతి కల్పించబడును. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ బంధువులందరూ కుటుంబ సభ్యులతో పాటు పాల్గొని మన బ్రాహ్మణ సంఘ ఐక్యతను చాటాలని సంఘం పెద్దలు తెలిపారు.

రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలయిక...

కోరుట్ల వుదయం

ఇటీవల నూతనంగా రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డి ని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి సేవాదళ్ అధ్యక్షులు ముకేష్ ఖన్నా లు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

నాగభూషణం మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి సేవాదళ్ అధ్యక్షులు ముకేష్ ఖన్నా లు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన సురభి నవీన్ కుమార్

కోరుట్ల వుదయం

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి ఎన్నికైన సురభి నవీన్ కుమార్ భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సురభి నవీన్ కుమార్

కోరుట్ల వుదయం

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి ఎన్నికైన సురభి నవీన్ కుమార్ మంగళవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్.

మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు

జగిత్యాల వుదయం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం లు పాల్గొన్నారు.

గుంటి పెరుమాండ్ల రోడ్డు పరిశీలన...

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కోరుట్ల వుదయం

కథలాపూర్ మండలం చింతకుంట గుంటిపెరుమండ్ల రోడ్డును మంగళవారం పరిశీలించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఇటీవల పనులు మొదలై మట్టి రోడ్డు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పని తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు కోరారు. ఇంకా ఏమైనా అధిక నిధులు కావాలంటే తప్పకుండా మంజూరు ఇప్పిస్తానని తెలిపారు. పని మాత్రం తొందర తొందరగా పూర్తి చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు మున్నూరు కాపు సంఘంజగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదలు సత్యనారాయణ కథలాపూర్ సర్పంచ్ శేఖర్ నాయకులు నారాయణ రెడ్డి అజీమ్ నాగరాజు మల్లేష్ నర్సిరెడ్డి దేవి యాదవ్ ప్రభాకర్ ఆనంద్ కృష్ణ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ని కలిసిన ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు

జగిత్యాల వుదయం

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి సేవాదళ్ అధ్యక్షులు ముకేష్ ఖన్నా లు మర్యాదపూర్వకంగా కలిసిన పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు.

నూతన రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

అలంపూర్ వుదయం

కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామం నుంచి అలంపూర్ నియోజకవర్గంలోని బైరాపురం వరకు ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన రోడ్డును కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల్లో నాణ్యత పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్ కు సూచించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పంచలింగాల నుంచి బైరపురం వరకు నిర్మిస్తున్న రహదారి ప్రధానంగా కర్నూలు జిల్లాను తెలంగాణలోని అలంపూర్ ప్రాంతంతోఅనుసంధానిస్తుందన్నారు. ఈ రోడ్డు వల్ల పంచలింగాల నుంచి అలంపూర్ శ్రీజోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం వైపు వెళ్లే భక్తులకు, స్థానిక వాహనదారులకు ప్రయాణ సమయం తగ్గుతుందన్నారు.

ప్రజా ప్రభుత్వంలో రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట...

కోరుట్ల వుదయం

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ....

ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రజా ప్రభుత్వంలో రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కథలాపూర్ మండల కేంద్రంలో పర్యటించారు మండల కేంద్రంలో మార్క్వెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. అనంతరం మండల పరిధిలోని 86 మంది అర్హులైన లబ్ధిదారులకు 31 లక్షల 81 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు వారు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు నేడు నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు మొక్కజొన్న రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం మొక్కజొన్న కు క్వింటాలుకు 2400 రూపాయలు మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నమని కథలాపూర్ మండలంలో పోసానిపేట సిరికొండ గ్రామంలో నూతన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం కథలాపూర్ మండల కేంద్రంలో 220 సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు మేడిపల్లి కథలాపూర్ భీమారం మండల ప్రజల వరద ప్రదాయిని కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. గతంలో 22 తేదీ వస్తె చలో కలికోట సూరమ్మ చేరవు నిర్మాణం చేపట్టాలని అనేక ఆందోళనలు నిర్వహించడం జరిగిందని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్ట్ చేర్చడం జరిగిందన్నారు. కుడి ఎడమ కాలువల నిర్మాణానికి భూసేకరణ పూర్తి అయ్యిందని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయి తెలిపారు. ఇప్పటికే నష్ట పరిహారం చెల్లించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలికోట సూరమ్మ ప్రాజెక్టు పై ప్రత్యేక దృష్టి సాధించారన్నారు. ప్రజలు రైతులు ప్రాజెక్ట్ సందర్శన చేయాలని సూచించారు. వర్షాకాలం ప్రారంభం సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని తెలిపారు ప్రతి నెల రెండు నుండి మూడు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేస్తానన్నారు గతంలో వరద కాల్వ నీరు విడుదల చేయాలని రోడ్డు ఎక్కితే తప్ప రాలేదని కానీ ప్రజా ప్రభుత్వంలో రైతులు రోడ్డు ఎక్కక ముందే నీరు విడుదల చేశామని తెలిపారు. ఇప్పటి వరకు మూడు సార్లు వరద కాల్వ కు నీటిని విడుదల చేశామన్నారు ఎన్నికలు ఉన్నప్పుడే వచ్చే నాయకులను నమ్మవద్దన్నారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా తను ప్రతి నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి వైస్ చైర్ పర్సన్ పులి శిరీష హరిప్రసాద్ కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు శేఖర్ మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్యనారాయణ నాయకులు అంజయ్య సత్య నారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సెట్ లో విజయం సాధించిన కోరుట్ల యువతి..

కోరుట్ల వుదయం

కోరుట్ల పట్టణానికి చెందిన గెల్లె గంగాధర్ కుమార్తె గెల్లె మేఘమాల కేంద్ర ఉపాధ్యాయ అర్హత పరీక్ష సెట్ 2026 లో విజయం సాధించారు. ఇట్టి పరీక్షలలో మొత్తం 150 మార్కులకు గాను ఆమె 86 మార్కులు సాధించి అర్హత పొందారు. గెల్లె మేఘమాల సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. ఆమె భవిష్యత్తులో మంచి ఉపాధ్యాయురాలిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు పట్టణ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

శభాష్ పోలీస్.. యాలాల పోలీసుల సమర్థత:

నాల్గు గంటల్లోనే చైన్ స్నాచింగ్ కేసు ఛేదన పోలీస్ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ శ్నేహా మెహ్రా

యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉదయం జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. కోకట్ గ్రామంలో మహిళ మెడలోని రెండున్నర తులాల బంగారు గొలుసును దుండగులు లాక్కెళ్లగా, అదే సమయంలో తాండూరులో మరో మహిళా కండక్టర్‌పై దాడికి ప్రయత్నించారు. బాధితుల ఫిర్యాదు మేరకు స్పందించిన పోలీసు లు, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల ఆచూకీని కనిపెట్టారు. కేవలం 4 గంటల వ్యవధిలోనే నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సమర్థవంతంగా పని చేసిన యాలాల ఎస్సై విట్టల్ రెడ్డి మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. మహిళల భద్రత విషయంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్పీ స్పష్టం చేశారు.

సంగారెడ్డి జిల్లాలో అగ్నిమాపక భద్రతపై ప్రత్యేక తనిఖీలు ప్రారంభం

సంగారెడ్డి, వుదయం

తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ విభాగం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమలు, నివాస, విద్యా, వాణిజ్య మరియు ఇతర సంస్థల్లో అగ్నిమాపక భద్రత ప్రమాణాల అమలుపై ప్రత్యేక తనిఖీ కార్యక్రమం ప్రారంభించినట్లు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. నాగేశ్వరరావు తెలిపారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ప్రతి వారం ముందస్తు సమాచారం అందిస్తూ సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. నేషనల్ బిల్డింగ్ కోడ్ (NBC) నిబంధనలకు అనుగుణంగా అగ్నిమాపక పరికరాల ఏర్పాటు, నిర్వహణ, వాటి సక్రమ పనితీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ క్రమంలో మంగళవారం పటాన్‌చెరు అగ్నిమాపక అధికారితో కలిసి పటాన్‌చెరు, ఐడీఏ పశామైలారం ప్రాంతాల్లోని ఎం/ఎస్ న్యూల్యాండ్ లాబొరేటరీస్ లిమిటెడ్, యూనిట్-II మరియు ఎం/ఎస్ క్రామ్సన్ రీసెర్చ్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలను తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా సంస్థల సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. చాలా సంస్థలు NBC ప్రమాణాలకు అనుగుణంగా పరికరాలు ఏర్పాటు చేసినప్పటికీ, కొన్ని పరికరాలు పనిచేయకపోవడం, సరైన నిర్వహణ లోపించడం వంటి అంశాలు గుర్తించినట్లు తెలిపారు. ఆ లోపాలను వెంటనే సరిదిద్దాలని యాజమాన్యాలనుఆదేశించారు.అదేవిధంగా, అన్ని భద్రతా ప్రమాణాలు పూర్తిగా అమలు చేసిన అనంతరం అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (NOC) కోసం ఫైర్ శాఖను సంప్రదించాలని సూచించారు. పారిశ్రామిక సంస్థల యాజమాన్యాల్లో అగ్నిమాపక భద్రతపై అవగాహన పెంచడం, ప్రాణాలు, ఆస్తులు మరియు మౌలిక సదుపాయాలను రక్షించడం ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన లక్ష్యమని తెలిపారు.జిల్లాలో అగ్నిమాపక భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలవుతున్నాయో లేదో నిర్ధారించేందుకు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.

ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి: జిల్లా జడ్జి



సంగారెడ్డి వుదయం

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మారుతున్న కాలానుగుణంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు నియమితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం న్యాయమూర్తులు, న్యాయవాదులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత రావు సహా పలువురు పాల్గొన్నారు.

బీరంగూడ అభివృద్ధి కి కృషి చేద్దాం బీరంగూడ అధ్యక్షులు అదెల్లి రవీందర్

బీరంగూడ దివిజన్ లో పేరుకు పోయిన అనేక సమస్యలు అధికారుల దృష్టికి చెచ్చి పరిష్కారామ్ చేసుకోవాలని బీరంగూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభి వృద్ధి చేసుకోవాలని గ్రామస్తుల సహకారంతో ముందుకు వెళదామని బీరంగూడ అధ్యక్షులు అదెల్లి రవీందర్ పేర్కొ న్నారు. బీరంగూడ కమిటీ అధ్యక్షు లు అదెల్లి రవీందర్ అధ్యక్షతన కమిటీ సమావేశం బీరంగూడ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో బీరంగూడ బీరంగూడ అభివృద్ధి కి సంబంధించి త్వరలో అధికారులను ప్రజాప్రతినిధులను కలవాలని నిర్ణయం చేశారు. సమావేశం లో గ్రామ అధ్యక్షులు అదెల్లి రవీందర్ పెద్దలు మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్ ప్రకాష్ రెడ్డి ఉపాధక్షులు సత్యనారాయణ కిష్టయ్య ప్రధాన కార్యదర్శి వీరేశం కార్యదర్శి బంటు రమేష్ దండు జ్ఞానేశ్వర్ కోశాధికారి బంటు శివ మరియు మాకం మల్లేష్ బంటు ప్రవీణ్ ఎడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కందిలో ఐఐటీ విద్యార్థికి డబుల్ గౌరవం

కంది వుదయం

కంది సమీపంలోని ఐఐటీ హైదరాబాద్‌లో ప్రతిభ మరోసారి మెరిసింది. సివిల్ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ స్కాలర్ మోహిత్ సింగ్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రెండు ప్రతిష్టాత్మక అవార్డులను సాధించి విశిష్ట గుర్తింపు పొందారు.ప్రతిష్టాత్మక PMRF సింపోజియంలో ఆయన సమర్పించిన పరిశోధన పోస్టర్ కు "బెస్ట్ పోస్టర్ అవార్డు" లభించగా, అంతర్జాతీయస్థాయి CARRS 2025 సదస్సులో "రెండో ఉత్తమ బహుమతి" దక్కింది. ఈ విజయాలు మోహిత్ సింగ్ పరిశోధనా ప్రతిభను మరింత ప్రతిష్టాత్మక స్థాయికి తీసుకెళ్లాయి.

మాజీ ఎంపీపీ పై దాడి చేసిన బిజెపి నాయకులను అరెస్టు చేయాలి..

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

నారాయణపేట వుదయం

నారాయణ పేట జిల్లా కృష్ణా మండలం, చేగుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ లింగ ప్పపై అదే గ్రామ బీజేపీ నాయకులు దాడి చేసి హత్యా యత్నం చేసిన బీజేపీ నాయకులపై 307 నీ ఎం ఎస్ సెక్షన్ నమోదు చేసి అరెస్ట్ చేయాలని బాహుజన్ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొది గెలి శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీ కులానికి చెందిన మాజీ ఎంపీపీ లింగప్ప పై అకారణంగా దాడి చేసి చంపే ప్రయత్నం హత్యా యత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాల్సిన స్థానిక ఎస్సై రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి నిందితులకు కొమ్ము కాయడం అత్యంత దుర్మార్గమన్నారు. ఘటన జరిగి పది రోజులు గడుస్తున్నా నిందితులపై 307 సెక్షన్ ఎందుకు నమోదు చేయలేదో ఎస్సై సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ లబ్ధి కోసం పార్లమెంటులో మాట్లాడే స్థానిక ఎంపీ డీకే అరుణ ఇప్పుడెందుకు నోరు మెదపడం లేదో చెప్పాలన్నారు. తక్షణమే హత్యాయత్నం కింద నిందితులను అరెస్టు చేయకుంటే జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

స్కూల్ బస్సులతో శుభకార్యాల దందా.. అధికారుల నిర్లక్ష్యం పై ఆగ్రహం

కంది వుదయం

తెలంగాణలో స్కూల్ బస్సులను నిబంధనలకు విరుద్ధంగా శుభకార్యాలు, టూర్లు వంటి కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై తెలంగాణ టూర్ అండ్ ట్రావెల్స్ బస్ ఓనర్స్ అసోసియేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.అసోసియేషన్ ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం, విద్యార్థుల రవాణా కోసం మాత్రమే అనుమతి ఉన్న స్కూల్ బస్సులు ప్రస్తుతం వివాహాలు, పర్యటనలు మరియు ఇతర వ్యక్తిగత కార్యక్రమాలకు అద్దెకు వెళ్తున్నాయి. ఇది రవాణా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు, పన్నులు, అనుమతులు తీసుకుని నడుపుతున్న తమ ట్రావెల్స్ బస్సులకు ఇది తీవ్ర అన్యాయం అవుతోందని బస్ యజమానులు వాపోయారు. స్కూల్ బస్సుల వల్ల తమ ఉపాధి దెబ్బతింటోందని అన్నారు.ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ రవాణా శాఖ అధికారులకు అసోసియేషన్ వినతిపత్రం సమర్పించింది. కేవలం విద్యార్థుల రవాణాకు మాత్రమే పరిమితం కావాల్సిన స్కూల్ బస్సులను కమర్షియల్ అవసరాలకు వినియోగించకుండా కట్టడి చేయాలని వారు డిమాండ్ చేశారు.
అయితే, ఇప్పటివరకు అధికారులు పెద్దగా స్పందించకపోవడం పట్ల అసోసియేషన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. త్వరలో కఠిన చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కాసులాబాద్ అడవిలో చెలరేగిన మంటలు- తప్పిన పెను ప్రమాదం

దుబ్బాక, వుదయం

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామం నుండి హబ్సిపూర్ వెళ్లే అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అడవిలో ఎగసిపడుతున్న మంటలను గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందితో పాటు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదవశాత్తు అడవిలో నిప్పులు చెలరేగయా లేక కావాలనే ఎవరైనా నిప్పంటించారానే విషయం తెలియాల్సి ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే గమనించి స్థానికులు తెలపడంతో మంటలను త్వరగా అదుపులోకి తీసుకురావడం జరిగిందని అగ్నిమాపక సిబ్బంది తెలియజేశారు. లేదంటే పెద్ద ఎత్తున నష్టం జరిగే అవకాశం స్థానికులు భావిస్తున్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు తప్పనిసరి

నిజాంసాగర్ (వుదయం ప్రతినిధి): పాడి రైతులు తమ పశువులను గాలికుంటు వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షించేందుకు తప్పనిసరిగా నివారణ టీకాలు వేయించాలని పశు వైద్యాధికారిణి శ్రుతిలయ అన్నారు. మంగళవారం నిజాంసాగర్ మండలం లోని మాగి గ్రామంలో ఫుడ్ అండ్ మౌత్ వ్యాక్సినేషన ద్వారా నిర్వహించిన ఉచిత పశువైద్య కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గుర్రపు సుమిత్రతో కలిసి ఆమె ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక స్థితిపై నేరుగా ప్రభావం చూపుతుందని తెలిపారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందుగానే టీకాలు వేయించడం ద్వారా నష్టాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రభు త్వం నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామానికి పశువై ద్య సేవలు అందుబాటులోకి తీసుకురా వడానికి చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ వ్యాధిని నిర్మూలించ డం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఎన్ఏ డిసిపి కార్యక్రమాన్ని అమలు చేస్తుం దన్నారు. టీకాలు వేసిన ప్రతి పశువు వివరాలు నేషనల్ డిజిటల్ లైవ్ స్టాక్ మిషన్ భారత్ పశుధన్ యాప్ ద్వారా నమోదు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. పశువుల యజమానుల రిజిస్టర్డ్, మొబైల్ నంబర్లకు, ఓటిపి పంపించి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసి డాటా నమోదు పారదర్శకంగా నిర్వహిస్తు న్నట్లు ఆమె తెలిపారు. సాధారణ వ్యా ధులతో సమస్యలతో ఉన్న పశువులకు వైద్య సేవలు అందించామని చెప్పారు. అదేవిధంగా గాలికుంటు వ్యాధి నివార ణకు సంబంధించి కేసులను గుర్తించి అవసరమైన చికిత్సతో పాటు టీకాలు అందించామని తెలిపారు. పశువులలో ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్య కేంద్రాన్ని సం ప్రదించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు శ్రీనివాస్, కమ్మరి కథ సాయిలు, కూర్మ సాయిలు, మేంగారం రాములు, గోపాలమిత్ర సిబ్బంది సిద్దయ్య, హకీం, కిరణ్ గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డులు అందుకున్న 108 సిబ్బంది

జన్నారం, ఏప్రిల్ 7(వుదయం విలేకరి)

జన్నారం మండలం 108 ఈఎంటి కిషన్, పైలట్ రఫిక్ లు ఉత్తమ అవార్డులను అం దుకున్నారు. మంగళవారం రోజున ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ట్రైబల్ ఏరియాకు గాను వారికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజన ర్సింహ చేతులమీదుగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఈఎంటిగా కిషన్, ఉత్తమ పైలట్ గా రఫీకి అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని ప్రోగ్రాం మేనేజర్ సామ్రా ట్, జిల్లా ఈఎంఈ కొండలరావు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ క్రిస్టియానో, హెల్త్ కమిషనర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధికారుల ఆర్థిక సహాయం

నిర్మల్ జిల్లా 7ఏప్రిల్ 2026 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో డిసిఓ గా పని చేస్తూ, రోడ్డు ప్రమాదంలో మరణించిన నర్సయ్య కుటుంబా నికి జిల్లా అధికారులు మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. కలెక్టర్ ఛాంబర్ లో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతులమీదుగా చెక్కులు, జిల్లా అధికారుల సంఘం తరుపున నగదు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ, వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. చెక్కులను అందించినవారిలో సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయ లక్ష్మి, ఎస్టీఓ సరోజ, డిపిఓ శ్రీనివాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, ఎస్సీ, మైనారిటీ, బిసి సంక్షేమ శాఖల అధికారులు దయానంద్, మోహన్ సింగ్, శ్రీనివాస్, డిసిఎస్ఓ రాజేందర్, డిఎం ఇండస్ట్రీస్ నరసింహా రెడ్డి, ఇతర అధికారుల ఉన్నారు.

స్టాక్ మార్కెట్ పేరుతో భారీ మోసం

ఇద్దరు నిందితులు అరెస్ట్

ఆదిలాబాద్ : వుదయం ప్రతినిధి

ఆన్లైన్ స్టాక్ మార్కెట్లో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి అమాయక ప్రజల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసిన ఇద్దరు ఘరానా మోసగాళ్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మంగళవారం ఎస్పీ వివరాలు వెల్ల డిస్తూ షాంపూర్ గ్రామానికి చెందిన బాధితుడు ఆనంద్వార్ మనోజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నిందితులు ఉట్నూర్ మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన సయ్యద్ జావీద్ (39), ఘన్‌పూర్ గ్రామానికి చెందిన కొ త్తపెల్లి గంగాధర్ (35)లుగా గుర్తించి, వారిపై ఉట్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో Cr.No.35/2026 కింద BNS సెక్షన్లు 316(2), 318(4) r/w 3(5) ప్రకారం కేసు నమోదు చేసినట్లు వెల్ల డించారు. ఆన్‌లైన్ స్టాక్ మార్కెట్‌లో పె ట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తా యని చెప్పి ఉట్నూర్ మరియు పరిసర గ్రామాలకు చెందిన దాదాపు 25 మంది అమాయక ప్రజలను ప్రలోభపెట్టి మొత్తం రూ.1,19,04,000 వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. నిందితులు ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ద్వారా లాభాలు వచ్చినట్లుగా చూపిస్తూ బాధితుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు సేకరించి మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. మోసం ద్వారా సంపాదించిన డబ్బులతో జల్సాలకు పాల్పడటమే కాకుండా ఇళ్లు, ఓపెన్ ప్లాట్లు కొనుగోలు చేసినట్లు గుర్తించా మని తెలిపారు. కాగా నిందితుల వద్ద నుంచి ఐఫోన్ 16 ప్రో, వివో V29E, వివో Y2 మొబైల్ ఫోన్లు, బ్యాంక్ పా స్‌బుక్లు, ఓపెన్ ప్లాట్ పత్రాలు, ఇళ్లకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. అధిక లాభాల పేరుతో జరిగే మోసాలకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. బాధితులు ఉంటే నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించా లని కోరారు. ఎస్సై గుంపుల విజయ్, సిబ్బంది నరేష్, తానాజీ, బాబ్జి, ఉష తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు

జన్నారం, ఏప్రిల్ 7(వుదయం విలేకరి)

జన్నారం మండలం కలమడుగు గ్రామంలో ఎల్లమ్మ పట్నాలు మరియు బోనాలకు మం గళవారం రోజున నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అలాగే ఎల్లమ్మ దేవాలయం లో బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలమడుగు సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్, పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, రోటి గూడ ఉపసర్పంచ్ గాజుల సత్తన్న, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం జిల్లా కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగా వైద్య ఆరోగ్య సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. ప్రపంచ ఆరోగ్య ది నోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కా ర్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో ని ప్రభుత్వాసుపత్రిలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గా ల్లోని పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అం దించేందుకు చర్యలు తీసుకోవడం జరు గుతుందన్నారు. గతంలో కంటే జిల్లాలో వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని, డాక్టర్లు వైద్య సిబ్బంది ఇంకా శ్రమించ వలసి ఉందని సిరిపూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కాగజ్నగ ర్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతు న్నాయని త్వరగా పూర్తిచేసి నియోజక వర్గ ప్రజలకు అదు నాతన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సీతారాం నాయక్, డి డబ్ల్యూ ఓ భాస్కర్, అదనపు కలెక్టర్ డేవిడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్లమంగా, మెడికల్ కళాశాల ప్రి న్సిపల్ డాక్టర్ సుబోధ లు, అంగన్వాడీ టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి రోజూ 30 నిమిషాలు

వ్యాయామం తప్పనిసరి

పెద్దపల్లి (వుదయం ప్రతినిధి)

ఈరోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి యందు ఆరోగ్య అవగాహన కార్యక్రమ మును నిర్వహించడం జరిగినది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ గారు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యాన్ని కాపాడుకోవ డం మన చేతిలోనే ఉంది అని అన్నారు, మంచి జీవనశైలిని, ఆహారపు అలవా ట్లను అలవర్చుకోవడం ద్వారా ఆరో గ్యాన్ని కాపాడుకోవచ్చు అని అన్నారు. దైనందిన జీవితంలో సీజన్ లో లభించే తాజా కూరగాయలు, పండ్లు, మిల్లెట్స్, పెరుగు లాంటి ఆహారంతో పాటు అదనంగా ఖర్జూర, బాదం లాంటి పదా ర్థాలను చేర్చుకోవాలని అన్నారు. ఉప్పు, చక్కెర లాంటి పదార్థాలను మితంగా తీ సుకోవాలి అని అన్నారు. ప్రతిరోజు ఒక 30 నిమిషాలు ఏదో ఒక వ్యాయామం అంటే నడక లాంటివి అవలంబించాలి అన్నారు. బయటి ఆహార పదార్థాలు, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు తీసు కోకూడదని అన్నారు. నీరు ఎక్కువగా తాగాలి అని అన్నారు. పొగాకు ఉత్ప త్తులు అయిన, సిగరెట్, బీడీ, తంబాకు లాంటివి వాడకూడదు అని అన్నారు. హెచ్.పి.వి. వ్యాక్సిన్ ను 14 నుండి 15 సంవత్సరంల బాలికలకు వేయించడం వలన గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు అన్నారు. అదేవిధంగా వ్యాధి నిరోధక టీకాల కా ర్యక్రమంలో వ్యాక్సిన్లను వేయించడం వలన 12 రకాల వ్యాధులను రాకుండా నివారించవచ్చు అని అన్నారు. సొంతంగా మందులు వాడకుండా డా క్టర్లు సూచించిన మందుల ను మాత్రమే సక్రమమైన డోసులలో వాడాలి అని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రధాన ఆసుపత్రి, పెద్దపల్లి యందు చాలా రకాల స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు ప్రైవేట్ ఆసుప త్రులకు దీటుగా అందించు చున్నందున ప్రజలు ఇచ్చట సేవలు పొందాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అన్ని రకాల డాక్టర్ పరీక్షలు, రక్త పరీక్షలు, స్కానింగ్ లు ఉచితంగా అందించడం జరుగుతుం ది అని అన్నారు. అందుకే గర్భిణీ స్త్రీలు ప్రసవాల కొరకు ప్రైవేట్ ఆస్పత్రులకు వె ళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రసూతి కొరకు రావాలని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, అనవసర ఖర్చును తగ్గించుకోవచ్చని అన్నారు. పిల్లలకు చిన్నపిల్లల డాక్టర్ల సేవలతో పాటు వారికి వ్యాధి నిరోధక టీకాలు అందించబడును అని అన్నారు. టీ హబ్ ద్వారా వివిధ ని ర్ధారణ పరీక్షలు కూడా నిర్వహించుచు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి, డాక్టర్ బి శ్రీరాము లు, ఆర్ ఎం ఓ డాక్టర్ విజయ్, వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ భవాని, నర్సింగ్ సూపరిడెంట్ జమున, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, డి పి ఎం ఓ రమేష్, ఎస్ యు ఓ రవీందర్ ఇతర నర్సింగ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

జాతీయ మెగా లోక్ అదాలత్ విజయానికి కృషి

కోరుట్ల (వుదయం ప్రతినిధి)

జిల్లాలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులు సిబ్బంది బార్ అసోసియేషన్ సభ్యులను జిల్లా జడ్జి రత్న పద్మావతి అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు తేదీ 28 3.2026 శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో మొత్తం 3034 కేసులు పరిష్కారం కావడం జరిగింది ఇట్టి విజయానికి కృషి చేసిన పోలీస్ అధికారులు సిబ్బంది బార్ అసో సియేషన్ ప్రతినిధులను మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో సత్కరించారు అనంతరం జిల్లా జడ్జి రత్న పద్మావతి మాట్లాడుతూ పోలీస్ అధికారులు. బార్ అసోసియేషన్ కోర్టు సిబ్బంది సమిష్టిగా కృషి చేసి కేసుల్లో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గమే రాజ మార్గం. అని అవగాహన కల్పించినం దువల్లే ఈ స్థాయిలో కేసులు పరిష్కారం కావడం సాధ్యమైందన్నారు ఇరు వర్గాల కు న్యాయం చేకూరుతుందని తెలిపారు గతంలో ఎప్పుడూ లేని విధంగా భారీ స్థాయిలో కేసులు పరిష్కరించడంలో సమన్వయంతో పని చేసిన పోలీస్ అధి కారులు సిబ్బంది బార్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ రానున్న రో జుల్లోనూ ఇదే స్ఫూర్తి తో పని చేయాలని కోరారు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అదనపు జిల్లా జడ్జి నారాయణ లీగల్ సెల్ సెక్రటరీ వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ మేజి స్ట్రేట్ లు లావణ్య నికిషా డిఎస్పి రఘు చందర్ బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్య క్షులు అలాగే జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ధర్మపురి, (వుదయం ప్రతినిధి):

ధర్మపురి బార్ అసోసియేషన్ నూతన కార్యవ ర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం సాయంత్రం స్థానిక కోర్టు ఆవరణలో ఘనం గా జరిగింది. ఈ కార్యక్రమానికి ధర్మపురి కోర్టు న్యాయ మూర్తి శ్రీమతి యేగి జానకి ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతనంగా ఎన్ని కైన ప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయిం చారు. న్యాయ వాదులు వృత్తి ధర్మాన్ని కాపా డుతూ, పేదలకు న్యాయం చేకూర్చడంలో ముందుండాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన బార్ అసోసి యేషన్ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి జరిగిన పోటీలో బందెల రమేష్ ఘన విజయం సాధించారు. దీంతో ఆయన 9 ఓట్ల మెజారిటీతో అధ్యక్షు డిగా ఎన్నికయ్యా రు. ప్రమాణ స్వీకారం చేసిన ప్రతినిధు లు, ఎన్నికల అధికారులుగా గూడ జితేందర్ రెడ్డి, కస్తూరి శరత్ కుమార్ లు వ్యవహరించి ఎన్ని కల ప్రక్రియను పర్యవేక్షించారు. అధ్యక్షుడు బందెల రమేష్, ప్రధాన కార్యదర్శి రామడుగు రాజేష్, ఉపాధ్యక్షుడు మామిడాల శ్రీకాంత్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఒరగంటి చం ద్రశేఖర్, మహిళా ప్రతినిధి కలమడుగు కీర్తి, జిల్లా సీనియర్ న్యాయవాదులు, ధర్మపురి కోర్టు న్యాయవాదులు పాల్గొని నూతన కార్య వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ధర్మపురి మండల అంబేద్కర్ కమిటీ ఎన్నిక

ధర్మపురి, (వుదయం ప్రతినిధి):

ధర్మపురి మండల అంబేద్కర్ కమిటీ నూతన కార్యవర్గాన్ని మంగళ వారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఏక గ్రీవం గా ఎన్నుకున్నారు. రెండోసారి మండల కమిటీని ఎన్నుకునేం దుకు నిర్వహిం చిన ఈ సమా వేశంలో దళిత సంఘాల నాయకు లు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా అరికిల్ల సతీష్, ఉపాధ్యక్షుడిగా ముడి మడుగు శంకర్, ప్రధాన కా ర్యదర్శిగా కుమ్మరి నవీన్, సహాయ కార్యదర్శిగా అల్లూరి పవన్ కుమార్, కోశాధికారిగా బరిగల ప్రశాంత్, ప్రచార కార్యదర్శిగా సిగిరి దాసు ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా పారాపెల్లి రాజమల్లయ్య, రాగుల కాంతయ్య, మొలుగురి రాజన్న లను నియమించారు. వీరితో పాటు మరో 11 మందిని గౌరవ సభ్యులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వి చ్చేసిన నాగారం సర్పంచ్ చిలుముల లక్ష్మణ్, దోనూర్ సర్పంచ్ దాసరి పురుషోత్తం, నేతకానీ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం రవీందర్ తదితరు లు మాట్లాడారు. డాక్టర్ బాబాసాహె బ్ అంబేద్కర్ 135వ జయంతి వేడు కలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ కౌన్సిలర్ తరాల కార్తీక్, మాజీ మండల అధ్య క్షుడు దొనకొండ నరేష్, నాయకులు ఆవునిరి శ్రీకాంత్, జంజీరికాని భారత్, టెంపుల్ డైరెక్టర్ బొల్లారపు పోచయ్య, ఎంఆర్ పీఎస్ మండల అధ్యక్షుడు చందోలి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పులి ప్రేమిత్, బత్తిని నరేష్, ఉపారపు రాజానర్సు, సుద్దాల నరేష్, ఆరెపల్లి ప్రశాంత్, దాసరి విజయ్, నాయకులు పాల్గొన్నారు

అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి

కరీంనగర్ (వుదయం ప్రతినిధి)

వైద్య సిబ్బంది ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్‌లోని హుస్సేన్‌పురాలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ముంతాజ్ ఖానా ,ను మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు. ఈ సంద ర్భంగా హెల్త్ సెంటర్‌లో అందుతున్న వైద్య సేవలపై ఆమె సమీక్ష నిర్వహిం చారు. రోజుకు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారు, మందులు అందుబాటులో ఉన్నాయా, ల్యాబ్ టెస్టులు ఎలా నిర్వహి స్తున్నారు, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు ఎలా చేస్తున్నారనే అంశాలపై వైద్య సి బ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నా రు. అలాగే, వైద్య సేవల కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది అత్యుత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల గౌరవాన్ని మరింత పెంచాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు వైద్యులను దేవుళ్లుగా భావిస్తా రని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా మెరుగైన సేవలు అందించాలని పేర్కొ న్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల్లో విశ్వాసం పెం పొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధునాతన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను విని యోగించుకోవాలని సూచించారు. సిబ్బంది ఓర్పుతో సేవలు అందించి మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. డీఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ, పీఓ ఎంహెచ్ఎన్ సనా, మెడికల్ ఆఫీసర్ ఇమ్రాన్‌తో సిబ్బంది పాల్గొన్నారు.

ఈవియం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలి

అదనపు కలెక్టర్ రెవెన్యూ, లక్ష్మి కిరణ్

కరీంనగర్ (వుదయం ప్రతినిధి);

ఈవియం గోదాం వద్ద నిరంతతరం అప్రమత్తంగా ఉంటు విధులు నిర్వహిం చాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ, లక్ష్మి కిరణ్ పోలీస్ గార్డ్ లను ఆదేశించారు. జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను మంగళవారం అదరపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడు తూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివి ప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబం ధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్ర తినిధి మడుపు మోహన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిధి బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిధి ఎర్రవెల్లి రవీందర్, సి పి ఐ యం పార్టీ ప్రతినిధి నరేష్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో

ఓట్ల గల్లంతు

కరీంనగర్ (వుదయం ప్రతినిధి)

డివిజన్ల మ్యాపింగ్ పేరుతో అన్ని డివి జన్లలో చేపడుతున్న సర్వే లోపభూయి ష్టంగా ఉందని, దానికి ప్రధాన కారణం సంబధిత అధికారుల నిర్లక్ష్యమేనని, దాని పర్యవసానమే డివిజన్లలో ఓట్ల గల్లంతు జరిగిందని జనసేన పార్టీ పా ర్లమెంట్ కోఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి కరీంనగర్ లోని బూత్ లెవెల్ ఆఫీసర్స్ చేపట్టిన మ్యాపింగ్ సర్వే వద్ద ఘాటుగా విమర్శించారు. ఈ సందర్భం గా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా డివిజన్లలో బూత్ లెవెల్ ఆఫీసర్ బి.ఎల్.ఓ లు పని చేస్తున్నట్టు కనిపిం చడం, కానీ బి.ఎల్.ఓ లు డివిజన్ లో గడప గడపకు తిరగకుండా స్థానిక కా ర్పొరేటర్ కనుసన్నుల్లో ఒకే స్థానంలో కూర్చుని ఓట్ల మ్యాపింగ్ చేస్తున్నట్టు తప్పుడు నివేదికలు తయారు చేయ డంతోనే డివిజన్లలోని ఓట్లు గల్లంతు అవుతున్నాయని, ఈ ఓట్ల గల్లంతు విషయంలో మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల ముందు వందల సంఖ్యలో పిర్యాదులు వచ్చిన వాటిని పరిష్కరిం చకపోవడంతోనే నేడు భారీగా పోలింగ్ శాతం తగ్గిందని, దీనికి ప్రధాన కారణం బి.ఎల్.ఓ లు వారి పై ఆధారపడుతున్న జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లే బాధ్యులని బేతి మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఓటరు జాబితాలో మరణించినవారి ఓట్లు యధాతథంగా ఉండడం, కానీ బ్రతికున్నవారి ఓట్లు తొలగించడం ఎంత పెద్ద నేరమో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ గమనిం చాలని పేర్కొంటూ, అలాగే డివిజన్ లో ఒక ఇంటిలో ఉన్న నాలుగు ఓట్లు నలుదిక్కుల నాలుగు ఇతర డివిజన్లలో బదిలీ కావడం, ఇతర గ్రామాలలోని ఓట్లు డివిజన్లలో దొంగ ఓట్లు నమోదు చేపించడం, డబుల్ ఓట్లు రావడం, అలాగే ఓటరు జాబితాలో పేరు ఒకటి, ఫోటో మరొకటి ఉండటం లాంటి ఎన్నో తప్పులు దొర్లాయని, ఈ తప్పులకు ప్రధాన కారకులుగా జిల్లా కలెక్టర్, ము న్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయ లోపంతో జరిగిం దని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా ఆరోపణలు గుప్పించారు. అందుకే రాష్ట్రంలో ఆధార్ కార్డు ఓటరు కార్డుతో లింక్ పెట్టే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ "సర్" నిబంధన కఠినతరం చేయాలని, అప్పుడే దొంగ ఓట్లకు, డబుల్ ఓట్లకు చెక్ పడే అవకాశం ఉంటుందని, లేని పక్షంలో తెలంగాణలో సర్ నిబంధనను అమలు చేసే విధంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని జనసేన పార్టీ పార్ల మెంట్ కోఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.

హత్య కేసులో తండ్రి–కొడుకులకు జీవిత ఖైదు

ఆదిలాబాద్ : వుదయం ప్రతినిధి

ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో తండ్రి, కొడుకులకు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కె. ప్రభాకర్ రావు మంగళవా రం తీర్పు వెలువరించారు. కోర్టు లైజన్ అధికారి ఎం. గంగా సింగ్ తెలిపిన వివరాల ప్రకారం, ఇచ్చోడ మండలం సాత్ నంబర్ గ్రామానికి చెందిన వనోలే కవిత భర్త వనోలే ఈశ్వరరావు హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై 26 డిసెంబర్ 2023 ఉదయం 10.30 గంటలకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి నట్లు తెలిపారు. దీంతో అప్పటి ఎస్సై జి. నరేష్ Cr.No.230/2023 కింద ఐపీసీ సెక్షన్ 302 r/w 34 ప్రకారం కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పోలీసుల దర్యాప్తులో తండ్రి-కొడుకులు కలిసి మృతుడు వనోలే ఈశ్వరరావును ఇచ్చోడ-సిరిచెల్మ చౌరస్తా వద్ద గొడ్డలి, కత్తి, సుత్తితో దాడి చేసి హత్య చేసినట్లు తేలిందని, సాత్ నంబర్ గ్రామంలో ఉన్న ఒక ఎకరం వ్యవసాయ భూమి వివాదమే హత్యకు కారణమని విచార ణలో వెల్లడైనట్లు తెలిపారు. అప్పటి సీఐ పి. చంద్రశేఖర్ నిందితులైన ఇచ్చోడ మండలం సాత్ నంబర్ గ్రామా నికి చెందిన వనోలే సూర్యకాంత్ (27), వనోలే పాండురంగ్ (51)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని, పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛా ర్జ్‌షీట్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. సిడిఓ బి. రవీందర్ రెడ్డి కోర్టులో మొత్తం 20 మంది సాక్షులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.ఎ. రహీమ్ సా క్షులను సమర్థంగా విచారించి నేరాన్ని రుజువు చేసినట్లు తెలిపారు. విచారణ అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. ప్రభాకర్ రావు ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధించారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన కోర్టు లైజన్ అధికారి, సిడిఓ మరియు పోలీసు సి బ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

ఆసుపత్రిలో పరిశుభ్రత, సదుపాయాల

మెరుగుదలపై ప్రత్యేక దృష్టి

పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)

ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలని, ఆసుపత్రి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, డబ్బులు ఆశించినా కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. మంగ ళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గోదావ రిఖని జనరల్ ఆసుపత్రి పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ , రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. ప్రతి రోగికి సమయానికి నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ స్టాక్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. రోగుల సౌకర్యాల కోసం గో దావరిఖని జనరల్ ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు, ఆసుపత్రి అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, రోగులు మరియు వారి సహాయకుల కోసం అదనపు షెడ్ల నిర్మాణం చేపట్టిన ట్లు పేర్కొన్నారు. సదారం శిబిరాన్ని ప్ర త్యేక భవనానికి మార్చినట్లు తెలిపారు. అదే విధంగా జిల్లా మెడికల్ బోర్డు తరలింపును కూడా సమగ్ర ప్రణాళిక తో అమలు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని విభాగాల లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్యులు సమయానికి హాజరు కావడం నిర్ధారించుకోవాలని, వివిధ విభాగాలలో ఉన్న ఖాళీలను అవు ట్‌సోర్సింగ్ విధానంలో త్వరితగతిన భర్తీ చేయాలని తెలిపారు. ఆసుపత్రి సేవలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, వ్యర్థాల నిర్వహణ సక్రమం గా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కలెక్టర్ అందజేసిన 20 ఏసీలు, 23 ఫ్రిజ్‌లను రోగుల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతంగా వినియోగించుకోవాల ని, రోగులు, వారి బంధువులు ఎవరూ ని ల్చోకుండా అందరూ కూర్చునే విధంగా తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి నుంచి వచ్చే బయోడిగ్రేడబుల్ చెత్త ని బంధనల ప్రకారం డిస్పోస్ చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ విభాగాల హెచ్ ఓ డి లు ప్రతి నెల ఎన్ని ఆపరేషన్స్ చేస్తున్నారో రికార్డు అందించాలని కలె క్టర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టాలి.. జిల్లా కలెక్టర్

వికారాబాద్, వుదయం:

వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యాసంగి (రబీ) 2025-26 ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరా సంస్థ ఆధ్వర్యంలో సన్నాహక మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలన్నారు. ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ వరిధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను నిర్దేశించడం జరిగిందని అదే విధంగా సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని టెంట్లు, త్రాగు నీరు సమకూర్చాలని ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో విద్యుత్తు సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం 17శాతం కంటే తక్కువ తేమ ఉన్న రైతులకు టోకెన్ లు ఇచ్చి ధాన్యాన్ని సేకరించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు, తూకం, తేమ, తూర్పార యంత్రాలు , గోనే సంచులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. దొడ్డు, సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించే విధంగా ప్రత్యేకంగా ఫ్లెక్సీలు ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దొడ్డు, సన్నరకం ధాన్యాన్ని తరలించేందుకు ప్రత్యేక వాహనాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏవైనా పిర్యాదులు స్వీకరించే విదంగా హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్డీఓ శ్రీనివాస్, డిఎంసిఎస్ మోహన్ కృష్ణ, డిసిఎస్ఓ సుదర్శన్, డిసిఎస్ఓ నాగార్జున, డిఏఓ రాజా రత్నం, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ శ్యామ్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ రియాజ్, అదనపు డీఆర్డిఓ నర్సింలు, డిపిఎం కొమురయ్య, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రేణుక ఎల్లమ్మ రెండవ సిద్ధోగం- ఉప్పర్ పల్లిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహణ

దౌల్తాబాద్, వుదయం

మండల పరిధిలోని ఉప్పర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి రెండవ సిద్ధోగం మంగళవారం భక్తిశ్ర ద్ధల మధ్య ఘనంగా ముగిసింది. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా తిర్మలాపూర్ శాస్త్రుల రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం గణపతి పూజ, పుణ్యాహ వాచనం, రక్షాబంధనం, బోనాల సమర్పణ వంటి పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి భక్తులు జలకడవలతో వచ్చి మహాభిషేకం చేయడం ప్రత్యేకంగా నిలిచింది. అనంతరం షోడ శోపచార పూజలు, మంగళహారతి, శ్రీ రేణుక ఎల్లమ్మ–జమదగ్ని మహర్షి కళ్యాణం, కళశోద్వాసన, గావురంగం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో భాగంగా ప్రముఖ ఒగ్గు కళాకారుడు కుక్కల ఐలయ్య బృందం ప్రదర్శించిన ఒగ్గు కథ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జీవిత చరిత్రను సులభంగా అర్థమయ్యే విధంగా కథారూపంలో వివరించడంతో భక్తులు మంత్రముగ్ధులయ్యారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధ రమేష్ మాజీ సర్పంచ్ చిత్తారి గౌడ్‌తో పాటు యాదగౌడ్, శ్రీధర్ గౌడ్, రాజు గౌడ్, రాజలింగం గౌడ్, రవి గౌడ్ తదితర గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎంపీ ని కలిసి వినతి పత్రం అందజేసిన వెలికట్ట సర్పంచ్ మానస సురేందర్ రావు

వుదయం, కొండపాక

సూర్యాపేట నుండి రామాయంపేట వరకు నిర్మించిన హైవే పనుల్లో రోడ్డుకు ఇరువైపులా ఇండ్ల సముదాయం కలిగి ఉన్న ఆయా గ్రామాలకు రోడ్డు నిర్మిస్తున్న క్రమంలోనే రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మించి హైమాస్ట్ లైట్లు, రహదారికి ఇరువైపులా కంచెను నిర్మించారు, రాజీవ్ రహదారి మొదులుకుని వెలికట్ట గ్రామానికి సమీపంలో ఉన్న రైల్వే బ్రిడ్జి వరకే ఈ పనులు చేసి, మిగతా సగాన్ని మర్చిపోయారు ఆర్ అండ్ బి శాఖ వాళ్ళు. ప్రస్తుతం వెలికట్ట గ్రామ శివారులో హైవే పక్కన నుండి డ్రైనేజీ నిర్మాణం కోసం, సగంలో వదిలేసిన డివైడర్, హోయ్ మాస్ట్ లైట్లతో పాటు, వెలికట్ట మర్రి ముచ్చుల శివారులో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్స్ వరకు మిగతా పనులు పూర్తి చేయాలని, అలాగే ఆరేపల్లి గ్రామం నుండి వెలికట్ట వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన బీటీ రోడ్డుతో పాటు పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయవసిందిగా కోరుతూ హైదరాబాదు నుండి సిద్దిపేటవైపు వెళుతున్న ఎంపీ రఘునందన్ రావును దుద్దెడ టోల్ గేట్ వద్ద కలిసి వినతి పత్రం అందజేశారు వెలికట్ట సర్పంచ్ బూరుగుల మానస సురేందర్ రావు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ అధికారులతో చర్చించి తప్పకుండా సహకారం అందిస్తానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్శరాములు, వార్డు సభ్యులు వజ్రమని రాజు, కొమురవెల్లి శ్రావాణి రాజు,గంపల బాబు, దోమ్మట కావ్య రవి, ఏర్రబోయిన కర్ణకర్, అమ్మల బాస్కర్, ఇంగాల ముత్యం రావు, నాయకులు పేరుగు క్రిష్ణ,ఉడుతల రాజు, నాల్గం శ్రీధర్, బూరుగుల రాజశేఖర రావు పాల్గొన్నారు.

పేదలకు ఆసరాగా సీఎం సహాయనిధి

దౌల్తాబాద్, వుదయం

రాయపోల్‌లో లబ్ధిదారునికి రూ.75,500 చెక్కు అందజేత

– బీజేపీ సీనియర్ నాయకుడు మాదాస్ వెంకట్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి

పేద ప్రజలకు ఆపద సమయంలో సీఎం సహాయనిధి పథకం ఎంతో ఆసరాగా నిలుస్తోందని, ముఖ్యంగా వైద్య ఖర్చుల సమయంలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బీజేపీ సీనియర్ నాయకుడు మాదాస్ వెంకట్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు గొప్ప ఉపశమనం లభిస్తోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం తీసుకొచ్చిన ఈ పథకాలు అర్హులైన వారికి ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. అనాజీపూర్ గ్రామానికి చెందిన మత్తమల్ల రాంచంద్రంకు రూ.75,500 విలువైన సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సహకారంతో ఈ చెక్కు మంజూరైందని తెలిపారు.

సర్పంచ్ చొరవతో త్రాగునీటికి పరిష్కారం

దౌల్తాబాద్, వుదయం

దౌల్తాబాద్ మండల కేంద్రంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి సర్పంచ్ అనురాధ రమేష్ చొరవ తీసుకుని కీలక చర్యలు చేపట్టారు. పలు కాలనీలలో దెబ్బతిన్న పైప్‌లైన్లను మరమ్మతు చేయించడంతో పాటు, అవసరమైన చోట్ల కొత్త పైప్‌లైన్లను ఏర్పాటు చేయించారు.ఇప్పటి వరకు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న కాలనీల్లో ఈ చర్యలతో తాగునీటి సరఫరా మెరుగుపడింది. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, సమస్యలకు తక్షణ స్పందన ఇచ్చిన సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధ రమేష్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి కాలనీకి తగిన విధంగా తాగునీరు అందించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా అవసరమైన పనులను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దుబ్బాకలో అమరవీరుల స్తూపం స్థలం కోసం వినతి పత్రం-

వినతి పత్రం అందజేసిన కీసరీ స్వామి, బాల్ రెడ్డి

దుబ్బాక, వుదయం

దుబ్బాకలో అమరవీరుల స్తూపం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్ లకు కీసరి స్వామి, బాల్ రెడ్డి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం తెలంగాణ ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించిందని తెలిపారు. ఉద్యమ సమయంలో అన్ని పార్టీలకు చెందిన యువకులు, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా కలిసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. అలాంటి అమరవీరుల త్యాగాలను స్మరించేందుకు దుబ్బాకలో ఒక ప్రతిష్టాత్మకమైన అమరవీరుల స్తూపం నిర్మించాలని సూచించారు. స్తూపం కోసం పట్టణంలో తగిన స్థలాన్ని అధికారులు త్వరిత గతిన కేటాయించాలని కోరారు.

అనం తరం బాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలం గాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను చిరస్థాయిగా నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా 1969 ఉద్యమం మరియు మలి తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళులర్పించేందుకు దుబ్బాక పట్టణంలో ప్రత్యేకంగా అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ నేపథ్యంలోనే స్థలం కేటాయింపు కోసం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

దుబ్బాక ఏరియా ఆసుపత్రికి ఒకేసారి మూడు ఉత్తమ అవార్డులు

వుదయం, దుబ్బాక

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య ఆరోగ్య రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన సంస్థలకు ప్రదానం చేసే రాష్ట్ర స్థాయి పురస్కారాల్లో దుబ్బాక ఏరియా ఆసుపత్రి ఒకేసారి మూడు అవార్డులకు ఎంపికైంది. ఎన్క్యూఏఎస్ (NQAS), కాయకల్ప్ (Kayakalp), ముస్కాన్ (Musqan) అవార్డులను దక్కించుకోవడం విశేషం. ఈ అవార్డులను మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.. హేమరాజ్ సింగ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ హర్షం వ్యక్తం చేస్తూ ఈ గుర్తింపు తన ఒక్కరి కృషి ఫలితం కాదని, ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అందరి సమిష్టి శ్రమ ఫలితమేనని పేర్కొన్నారు. ఈ అవార్డు తమపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.దుబ్బాక ఆసుపత్రిని వైద్య సేవల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేసిన మెడికల్ సూపరింటెండెంట్‌కు సహచర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

నిర్ణీత గడువులోగా మిల్లర్లు సీఎం ఆర్ బి ఎం ఇవ్వాలి..అదనపు కలెక్టర్ శ్రీను

నారాయణపేట, వుదయం

రైస్ మిల్లర్లు నిర్ణీత గడువులోపు సిఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి సమర్పించాలని అదనపు కలెక్టర్ (రెవె న్యూ) శ్రీను ఆదేశించారు. మంగళవారం పీసీ హాల్ లో అదనపు కలెక్టర్ డిఎం సిఎస్‌సి, రైస్ మిల్లర్లందరితో, డిటి సిఎస్‌సితో సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ 2025-26 కోసం సిఎంఆర్ డెలి వరీలపై సమీక్ష నిర్వహించా రు. సమావేశంలో రబీ 2025-26 కోసం వరిని కేటాయించడానికి బ్యాంక్ గ్యారెంటీలు, ఒప్పందాలను సమర్పించాలని అలాగే మిగిలిపో యిన గోనె సంచులను వెంటనే తిరిగి ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై సైదులు, సివిల్ సప్లై అధికారి బాలీ రాజ్, రైస్ మిల్లర్లు, తదిత రులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఉమ్మడి

మెదక్ వుదయం

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని రామాయంపేట, నిజాంపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ సేవలపై సమీక్ష నిర్వహించారు. రామాయంపేట ప్రభుత్వ పాఠశాల, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను ఆయన పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, సక్రమంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అనంతరం రామాయంపేట ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, ప్రజలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని సూచించారు. స్టాక్ వివరాలను పరిశీలించి అధికారులతో చర్చించారు. నిజాంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్సి) సందర్శించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అవసరమైన పరీక్షలను ఉచితంగా అందించాలని ఆదేశించారు. తదుపరి నిజాంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి భూ భారతి, ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. భూ సర్వే, ఇసుక సమస్యలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ముఖ నిర్ధారణ ప్రక్రియ చేపట్టాలి– జిల్లా కలెక్టర్

వుదయం, మెదక్

జిల్లాలో ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులపై పక్కాగా ఫేషియల్ నిర్ధారణ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ పట్టణం ఫేషియల్ నిర్ధారణ ప్రక్రియలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైనట్లు తెలిపారు. ఈప్రాజెక్ట్‌లో భాగంగా ప్రభుత్వ పెన్షన్లు పొందుతున్న వారి ముఖ నిర్ధారణను ప్రత్యేక యాప్ ద్వారా చేపడుతున్నామనిపేర్కొన్నారు.ఈ ప్రక్రియ నేడు, రేపు మెదక్ పట్టణంలోని 7, 20, 21, 22 వార్డుల్లో కొనసాగుతుందని తెలిపారు. వార్డ్ ఆఫీసర్లు, మెప్మా సిబ్బంది కలిసి నాలుగు బృందాలుగా ఏర్పడి ఈ ప్రక్రియను నిర్వహిస్తారని చెప్పారు.నిర్ధారణ ప్రక్రియ పూర్తయిన అనంతరం సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. మరణించిన వ్యక్తులను పెన్షన్పథకం నుండి తొలగించడం, అలాగే నిజమైన లబ్ధిదారులను గుర్తించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు.ఈసమావేశంలో డిఆర్డిఏ శ్రీనివాసరావు, సర్వ్ డైరెక్టర్ (సోషల్ సెక్యూరిటీ) గోపాల్, ప్రాజెక్టు మేనేజర్ గోవర్ధన్, టీజీ ఆన్లైన్ ప్రతినిధులు కృష్ణంరాజు, మృనాల్ తదితరులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మీసేవ నిర్వాహకుల ఆత్మీయ సమ్మేళనం

వుదయం, సిద్దిపేట

– కమీషన్ పెంపు హర్షణీయం

– ఈఎస్డీ కమీషనర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నిర్వహకులు

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ సేవలందిస్తున్న మీసేవ కేంద్రాల యూజర్ ఛార్జీల పెంపు నిర్ణయం నిర్వాహకులను ఆర్థికంగా బలోపేతం చేస్తుందని మీసేవ నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వం ఇటీవల మీసేవ యూజర్ ఛార్జీలను పెంచిన సందర్భంగా, సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ బంకెట్ హాల్‌లో మీసేవ మిత్రుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మేనేజర్ కమటం ఆనంద్ కుమార్, టీజీటీఎస్ జిల్లా మేనేజర్ మారాఠి నరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని మీసేవ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.జిల్లా మేనేజర్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ..మీసేవ నిర్వాహకులు గత పన్నెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కమీషన్ పెంపు ఇప్పుడు నెరవేరడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువై మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు మాట్లాడుతూ.. ఇంటర్నెట్ సేవల్లో జరుగుతున్న సాంకేతిక లోపాలను తమపై మోపడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు కారణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మీసేవ నిర్వాహకుల కోసం ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, తమను గ్రూప్-4 ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గత పన్నెండు సంవత్సరాలుగా పెరగని కమీషన్‌ను పెంచినందుకు ఈఎస్డీ కమీషనర్ రవి కిరణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చుక్క భరత్, ఎలుక నవీన్, అనంతారం నగేష్, మహేష్, దినేష్, రమేష్, రఘు, శ్రీకాంత్, తిరుమల, సంగీత, రాధా, మమత, విజయ తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్ పీహెచ్‌సీకి రాష్ట్ర స్థాయి అవార్డు– డాక్టర్ మహారాజ్‌కు ఘన సత్కారం

దుబ్బాక, వుదయం

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవాన్ని అందుకుంది. మాతా–శిశు ఆరోగ్య సంరక్షణలో విశేష సేవలు, అసంక్రామిక వ్యాధుల నియంత్రణలో సమర్థ చర్యలు, అలాగే ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫారం ఆన్‌లైన్ సేవల సమర్థ అమలులో ప్రతిభ కనబరిచినందుకు ఉత్తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా రవీంద్రభారతి వేదికగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా నరసింహ, కుటుంబ సంక్షేమ కమిషనర్ క్రిస్టినా జెడ్. చోంగతు చేతుల మీదుగా అవార్డును రాయపోల్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మహారాజ్ బల్లాకు ప్రదానం చేశారు. ఈ అవార్డు అందుకోవడం ద్వారా రాయపోల్ మండలం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది.అదేవిధంగా గజ్వేల్ డివిజన్ పరిధిలో ఉత్తమ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంగా రాయపోల్ మండలంలోని లింగారెడ్డిపల్లి ఎంపిక కావడం మరో విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా లింగారెడ్డిపల్లి ఆరోగ్య మందిరం మెడికల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ ప్రేమకు మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మహారాజ్, డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున రాష్ట్ర స్థాయిలో అవార్డులు రావడం ఆనందదాయకమన్నారు. ఈ అవార్డులు తమపై మరింత బాధ్యతను పెంచాయని, గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరింత సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.ఈ విజయానికి కృషి చేసిన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ స్థాయి ఆరోగ్య కార్యకర్తల సమిష్టి శ్రమ కీలకమని అధికారులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో రాయపోల్ పీహెచ్‌సీ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బందిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోనే ముందంజలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. ధనరాజ్, గజ్వేల్ డిప్యూటీ వైద్యాధికారి ఎం. శ్రీనివాస్, వైద్యాధికారి డా. అశ్లేష తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు షీ టీం పోలీసుల కట్టుదిట్టమైన భరోసాజిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల వుదయం

మహిళలు, యువతులు, బాలికలు అకతాయిల వలన గానీ, ఇతర రకాల వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు తెలిపారు. మహిళల రక్షణ కోసం జిల్లాలో షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని ఒక ప్రకటనలో వెల్లడించారు. విద్యార్థినులు, మహిళలు ఎక్కడైనా అన్యాయానికి గురైనప్పుడు మౌనంగా ఉండకూడదని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై తప్పని సరిగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కళాశాలలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, కార్యాలయాల్లో వేధింపులు, బాలికలపై లైంగిక దాడులు వంటి ఘటనలు చోటు చేసుకున్న వెంటనే షీటీమ్స్‌ను ఆశ్రయించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళల భద్రతపై 19 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి మాధ్యమాల్లో ఫొటోలు, వీడియోలు పంచుకునేటప్పుడు వ్యక్తిగత భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మార్చి నెలలో షీటీమ్స్‌కు 02 ఫిర్యాదులు అందగా, 1 FIR నమోదు చేసి, రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున 10 మంది అకతాయిలపై మరియు పై ఫిర్యాదులలో ఒకదానిని కలుపుకొని మొత్తం 11 పెట్టి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 106 హాట్‌స్పాట్‌లపై నిఘా ఉంచి, 10 మంది అకతాయిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు వివరించారు. నేరుగా ఫిర్యాదు చేయలేని వారు 8712670312 ఫోన్ నంబర్‌కు లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఒంటరిగా ప్రయాణించే మహిళలు ★T-SAFE యాప్‌ను వినియోగించుకోవాలని, అది భద్రతకు ఉపయోగపడుతుందని సూచించారు. “మహిళలపై వేధింపులకు పాల్పడితే తప్పించుకోలేరు. కఠిన చర్యలు ఖాయం” అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.